క్లుప్తంగా

హామీలు అమలు చేయాలి

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించినప్పటికీ బస్ సర్వీసులను తగ్గించినట్లు ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు అయ్యప్ప మహాపడిపూజ

పెద్దఅడిశర్లపల్లి : మండంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో శబరి గిరీష భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప 18వ మహా పడిపూజ కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు శబరిగిరీష భక్త బృందం గురుస్వాములు యాదగిరి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. ఈ మహాపడిపూజా మహోత్సవానికి నియోజకవర్గంలోని అయ్యప్ప, ఆంజనేయ స్వామి మాలాధారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : ఈ నెల 30వ తేదీన నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టులో నిర్వహించనున్న జాతీయ లోక్‌దాలత్‌ను మండల వ్యాప్తంగా గ్రామాల్లోని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం ఎస్ఐ వీరశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదైన వ్యక్తులు స్టేషన్‌లో కలిసి లోక్‌దాలత్‌లో రాజీమార్గంతో పరిష్కరించుకోవచ్చన్నారు. అదే విధంగా స్టేషన్ పరిధిలో నమోదైన మాస్క్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తక్కువ జరిమానా ద్వార పరిష్కరించబడగాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పెండింగ్ కేసులు పరిష్కారా నికి స్టేషన్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

కొండమల్లేపల్లి : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని లంబాడీ ఐక్య వేదిక జిల్లా ఇన్‌చార్జ్ కొర్ర నాగరాజు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బాలునాయక్‌కు మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా అత్యధికంగా గిరిజనులు ఉన్న ఈ ప్రాంతంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం ఉందని తెలిపారు.

24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

త్రిపురారం : ఈ నెల 24న మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అలివేలు మంగమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈసమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో పాటుగా మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికతో హాజరుకావాలని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశాన్ని నిర్లక్ష్యం చేసే మండల అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

మిర్యాలగూడ అర్బన్ : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి నలుగురిపై కేసు నమోదు చేశారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపరుచగా వారికి రూ.4,200 జరిమానా కోర్టు విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సింగం గౌరయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు సింగం గౌరయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. దీంతో మంగళవారం ఆ పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీనివాస్ ఆ పార్టీ నాయకులతో కలిసి గౌరయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చందనబోయిన లక్ష్మయ్య, అంజయ్య, అంబటి మల్లయ్య, సుధాకర్, వెంకటయ్య, పల్లయ్య, రామచంద్రు పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్ట్‌లపై సమీక్ష

నిడమనూరు: కిస్మస్ సందర్భంగా ఇచ్చే గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీపై మంగళవారం మండల కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, క్రైస్తవ మత పెద్దలతో సమీక్ష సమావేవం నిర్వహించారు. క్రిస్మస్ 2023కు సంబంధించి నియోజకవర్గంలో వెయి గిఫ్ట్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చే సమయాన్ని బట్టి క్రైస్తవులకు ఫీస్ట్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు తహసీల్దార్‌తో పాటు కృష్ణయ్య, తహసీల్దార్‌లు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జట్టుకు ఎంపిక కావాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



బ్యాడ్మింటన్ ఆడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా కనబరిచి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఇండోర్ స్టేడియంలో డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సెలెక్షన్సను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన చూపాలని, క్రీడలతో దేహదారుఢ్యం, స్నేహసంబంధాలు ఏర్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావు, డాక్టర్లు ప్రశాంత్, అంజయ్య, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, జానిపాషా, ఉదయ్‌భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బ్యా డ్మింటన్ జిల్లా కోచ్ రామకృష్ణ, బీడీలు వెంకటేశ్వర్లుయాదవ్, సైదులు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలి



సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య

ఈనెల 22న నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన నియోజకవర్గ పాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది ఏ విధంగా గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నారో ఈ ఏడాది కూడా అంతే ఘనంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, తహసీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, అధికారులు, పాస్టర్లు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో సమగ్ర పరిశీలన



ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న ఏసీఎంఓ డీవీ నాయక్

పెద్దవూర : మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం తొమ్మిది మంది నిపుణులతో కూడిన బృందం సమగ్ర పరిశీలన(ప్యానల్ ఇన్స్‌పెక్షన్) చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభానికి ముందే చేరుకున్న నిపుణుల బృందం సాయంత్రం ఆరు గంటల వరకు పాఠశాలలోనే ఉండి ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను, అంతర్గత మార్కుల మూల్యాంకనం, విద్యార్థులు రాసిన నోట్‌బుక్స్‌ను పరిశీలించారు. సీసీఈ పద్ధతిలో బోధన జరుగుతుందా, పాఠశాలలో అన్ని రికార్డులను మెయింటెనెన్స్ చేస్తున్నారా పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల రికార్డులను చూశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి బోధనలో ప్యానల్ టీం గ్రహించిన అంశాలపై తగిన సూచనలు, సలహాలు అందించి బోధనను ఎలా మెరుగుపర్చుకోవాలో సూచించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ ఏసీఎంఓ డీ.వీ.నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చుకునేందుకు ఈ ప్యానల్ ఇన్స్‌పెక్షన్‌లు చాలా ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధీరావత్ బాలోజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ప్యానల్ బృందం సభ్యులు మధుకర్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, మహేష్, కవిత, భానుప్రియా, ఉపాధ్యాయులు ఎండీ.షబీర్, కృష్ణ, సురేందర్, సైదులు, షాహీనాబేగం, రామయ్య, రాంరెడ్డి, శాంతి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

మిర్యాలగూడ : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన 'బేటీ బచావో- బేటీ పడావో' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 18ఏళ్లు నిండిన తరువాతనే వివాహం చేయాలని, బాల్య వివాహాలు చేయడంతో పుట్టే శిశువులు ఆరోగ్యంగా ఉండరన్నారు. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న దాడులను, అఘాయిత్యాలను రూపుమాపేందుకు, భ్రూణ హత్యలను, బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, ఆహార పరిశుభ్రతల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు సునీత, రమణి, సూపర్‌వైజర్లు రజిని, ఆర్.వాణి, సంధ్య, అంగన్‌వాడీ టీచర్లు జి.పద్మావతి, పి.పద్మ, సైదమ్మ, పుష్పలత, చైతన్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత డిపోగా గుర్తింపు తీసుకురావాలి



ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న టూ టౌన్ సీఐ నర్సింహారావు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ డిపోను ప్రమాద రహిత డిపోగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఆర్టీసీ డ్రైవర్‌పై ఉందని టూ టౌన్ సీఐ నర్సింహారావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీలో ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్లను ప్రతి నెలా గుర్తించి వారికి ఉత్తమ డ్రైవర్లుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి డ్రైవర్‌కు బస్సులను నడపాలంటే కత్తిమీద సాములాంటిదన్నారు. డ్రైవర్లకు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉంటేనే ఎలాంటి ప్రమాదాలు జరగవని, ప్రస్తుతం అవార్డులను తీసుకుంటున్న డ్రైవర్లను ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత ప్రతీ డ్రైవర్‌కు ఉందన్నారు. ప్రతి రోజూ వేలాది మంది ప్రయాణికులకు సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లతున్న ఘనత ఒక్క ఆర్టీసీది మాత్రమేనన్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న డ్రైవర్లను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అదే విధంగా సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడపవద్దని, ఏమైన అత్యవసరం అయితే రోడ్డు పక్కన నిలుపుదల చేసి మాట్లాడాలన్నారు. ఉత్తమ డ్రైవర్లుగా ఎం. అశోక్‌కుమార్‌కు ప్రశాంస పత్రంతో పాటు రివార్డును అందించి ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, ఎంఎఫ్ పుప్పాల యాదగిరి, లీడింగ్ హ్యాండ్ శ్రీనివాస్, సేఫ్టీ వార్డెన్ టీఎస్‌రెడ్డి, సెక్యూరిటీ బ్రాంచ్ జానకీరెడ్డిలు ఉన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య



కొండమల్లేపల్లి : బీఎల్ఓలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మిర్యాలగూడ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. భారత ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం స్పెషల్ సమ్మరి రివిజన్-2024 సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు, నియోజవకర్గ స్థాయి తహసీల్దార్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనవరి ఒకటి, 2024 నాటికి 18ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. జనవరి 6 సమీకృత ఎన్నికల ముసాయిదా జాబితా విడుదల చేసే నాటి నుంచి జనవరి 22 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజవకర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీపై బీఎల్‌ఓలకు శిక్షణ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయలో మంగళవారం బీఎల్ఓలకు ఓటరు జాబితా తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, ఓటరు నమోదు, ఓటరు జాబితా మార్పులు, చేర్పులు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ నాసికర్ల రమేశ్, పెనుగొండ శేఖర్, రేనికుంట్ల రాజశేఖర్, గౌడుగు శ్రీనివాస్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు పాల్గొన్నారు.

బీఎల్ఓలు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



త్రిపురారంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్‌ఓలు

త్రిపురారం : బీఎల్ఓలు గ్రామాల్లో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులను బాధ్యతగా నిర్వర్తించాలని మాస్టర్ ట్రైనర్లు కొప్పొజు శ్రీనివాస్, పాపిరెడ్డి, మంచికంటి మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గ్రామాల్లో బీఎల్ఓలకు ఎన్నికల్లో పాటించాల్సిన విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఓటరు నమోదు, ఓటరు కార్డుల్లో మార్పులు, చనిపోయిన ఓటర్ల గుర్తింపు తొలగింపు, పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాల కల్పనపై అవగాహన కల్పించారు. ఓటరు లిస్టుల సవరణతో పాటుగా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పొప్పులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలన్నారు. తప్పొప్పుల పూర్తి బాధ్యత బీఎల్ఓలే వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, ఆర్ఐ సైదులు, ఏఎస్ఓ జరినా, జూనియర్ అసిస్టెంట్ నర్సింహ, చందు బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ హనుమాన్ గాయత్రీ యజ్ఞం



స్వామివారికి అభిషేకం చేస్తున్న మాలధారులు

పెద్దఅడిశర్లపల్లి : మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రసన్నాంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ గాయత్రీ షష్టిదశక వార్షిక యజ్ఞ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిమడుగు పీఠాధిపతి శ్రీ కేతావత్ జైరాం గురుస్వామి, మహేశ్వరం శివయ్యచారి, మేందికార్ రమేష్, బుడిగబోయిన కృష్ణయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో వేకువజామునుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ యజ్ఞానికి మండలంలోని ఆంజనేయ, అయ్యప్ప మాలాధారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మురళి, కట్టెబోయిన అంజనేయులు, అమరేందర్, జెల్లా అంజనేయులు, పరమేష్ తదితరులున్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ హన్యానాయక్

మిర్యాలగూడ టౌన్ : సెమీ క్రిస్మస్, గ్రాండ్ క్రిస్మస్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని దుబ్బతండాలో హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో బాల ఏసు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం శిలువాతో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన మందిరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆ మందిరం వ్యవస్థాపకులు, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్, పాస్టర్లు రమాబాయి, సుధారాణి, డేవిడ్, జానకిరాములు, శ్రీనివాస్, మల్సూర్, పాల్గొన్నారు.

బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి నోటుబుక్స్ అందజేస్తున్న బీసీ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్ : బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మంగళవారం ఎమ్మెల్యేను ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్, ఇతర నేతల ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోరిన ప్రకారం నోటుబుక్స్ అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆ సంఘం నేతలు గునగంటి వెంకన్న గౌడ్, పొలగాని వెంకటేష్ గౌడ్, అనంతచారి, కొండల్, శ్రీనునాయక్ తదితరులున్నారు. అలాగే మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో పతాంజలి యోగా సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నోటు బుక్స్ అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పతాంజలి యోగా గురువు లక్ష్మయ్య, రాచయ్య, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రావు, సూర్యం, ఉమా, కోల సైదులు, నళిని, రాజీ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్)ను, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేరెల్లి నగేష్ మాట్లాడుతూ బీమారం - సూర్యాపేట రహదారి పనులను పూర్తి చేసేందుకుగాను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు లింకురోడ్లకు అవసరమైన నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ కరుణాకర్, జానకిరాములు, సురేందర్, మంగమ్మ, గోపిచంద్, లింగమ్మ, రామచంద్రయ్య, మహేష్, అంజమ్మ, తిరుపతయ్య, సైదులు, అశోక్, యాదగిరి, పరుశురాములు, దుర్గాప్రసాద్, దానియేల్, నాగేందర్, వంశీ, కార్తీక్, రవి, బన్ని, అంజి, పవన్ పాల్గొన్నారు.

తాటికోల్ ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక



ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీటీసీ

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ మండలంలోని తాటికోల్ ఎంపీటీసీ జూలూరు ఉత్తరమ్మ టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, పున్న వెంకటేశ్వర్లు సీరాందాసు కృష్ణయ్య, కిర్ర రాంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపూజ

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలోని పులిమేడు ఆశ్రమంలో మంగళవారం అయ్యప్ప మహాపూజను నిర్వహించారు. పులిమేడు ఆశ్రమం ప్రధాన గురువు దేశిడి శేఖర్ రెడ్డి, పట్టణానికి చెందిన నీలకంఠం శివ-సుజాత, ఖమ్మంపాటి సంతోష్- హేమ దంపతులు అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, యాదిరెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, చిట్ల శ్రీనివాస్, అనంతసాయి, రంగారావు, రాజా, గిరి, ఆంజనేయులు, శివకోటి శివ, కొండల్, నరేష్, రాము పాల్గొన్నారు.

హాలియాలో శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు



హాలియాలో శ్రీరాముడి అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

హాలియా : అయోధ్యలో వచ్చే నెల 22న రామమందిరం ప్రారంభం సందర్భంగా అక్కడ 1200మంది అర్చకులు, 108రోజులు పూజలు నిర్వహించిన శ్రీరాముడి అక్షింతలు, కరపత్రాలు మంగళవారం హాలియా పట్టణానికి చేరుకున్నాయి. వాటిని పట్టణంలోని లక్ష్మి నర్సింహగార్డెన్ నుంచి సీతారామ చంద్రస్వామి ఆలయం వరకు సంకీర్తనలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయానికి చేరుకున్న అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, ధర్మ జాగరణ విధి ప్రముఖ్ ప్రభాకర్‌రెడ్డి, మురళిశర్మ, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల వెంకట్‌రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్, సోమిరెడ్డి, కొమ్మన బోయిన చంద్రశేఖర్, కోటి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

ముస్లిం కాలనీ సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానిస్తున్న ముస్లింలు

డిండి : మండలం కేంద్రంలోని ముస్లిం కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పట్టణ ముస్లింలు దేవరకొండలోని ఎమ్మెల్యే బాలునాయక్‌ను మంగళవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బాలునాయక్‌ను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఖాదర్, ఉమర్, ఖయ్యూం, ఖరీం, రహీం, యాసీఫ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన ఉడుగుల సునిత కుమారుడు చిన్న తనంలోనే కాళ్లు చేతులు చచ్చుబడి అనారోగ్యంతో బాధపడుతున్నాడని స్థానికులతో సమాచారం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, అనంత రెడ్డి, భరత్ రెడ్డి, కృష్ణా రెడ్డి, నయిమ్ పాష, సజ్జన్, అబ్దుల్ కరీం, పాల్గొన్నారు.

మా ఉద్యోగాలను కాపాడాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : హక్కుల కోసం సమ్మె చేస్తే కేంద్ర ప్రభుత్వం అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించడం దారుణమని, తమ గోడును కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మూడేళ్లుగా తాము ఉద్యోగాలు చేస్తున్నామని తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే అకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించారని ఈ విషయాన్ని తమ పార్టీ పార్లమెంట్ సభ్యుల ద్వారా కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి, ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ ఉద్యోగాలను కాపాడాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో యూనియన్ నాయకులు సుధాకర్, రవి, రామయ్య, రాంబాబు, ఉపెందర్, నాగలక్ష్మి, జరీనా పాల్గొన్నారు.

కంప చెట్లను తొలగించరూ!



అడవిదేవులపల్లిలో చౌడమ్మ రోడ్డును కమ్మేసిన కంప చెట్లు

అడవిదేవులపల్లి : మండల కేంద్రం నుంచి చౌడమ్మగూడెం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లతో నిండుకుంది. ఈ రోడ్డు గుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, చౌడమ్మ గూడూ వెళ్లే రోడ్డు కంప చెట్లతో అలుముకుంది. దీంతో ఆస్పత్రి నుంచి పాదాచారులు, వాహనదారులు వెళ్లి రావాలంటే పడరాని పాట్లు పడుతున్నారని ప్రజలు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీ భవనం పూర్తయ్యేదెన్నడో!



అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్ర భవనం

డిండి : మండల కేంద్రంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనం మంజూరై దాదాపు నాలుగేళ్ల దాటినా నిర్మాణ పనులు మాత్రం అసంపూర్ణ దశలోనే నిలిచిపోయాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నారని అంగన్‌వాడీ టీచర్ సత్యవాణి పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఇదేమిటని సంబంధిత కాంట్రాక్టర్‌ను అడగడంతో పూర్తిస్థాయిలో బిల్లులు అందకపోవడంతోనే భవన నిర్మాణ పనులు నిలిపివేశారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిదులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.